విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19, అక్టోబరు 2024

పల్లె పండగ ద్వారా కేటాయించిన పనులు ఉపాధి కూలీలతోనే చేయించాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి

విశాలాంధ్ర–ఉరవకొండ: గ్రామీణ ప్రాంతాల్లో పల్లె పండగ కార్యక్రమం నిధుల ద్వారా కేటాయిస్తున్న పనులు కాంట్రాక్టర్లు యంత్రాలతో కాకుండా ఉపాధి కూలీలతోనే పనులు చేయించేలా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చిన ఉపాధి హామీ నిధులు ఎక్కువ మొత్తం మెటీరియల్ కాంపోనెంట్ కి కేటాయించకుండా, ఉపాధి కూలీలకు పనులు కల్పించే లేబర్ కాంపోనెంట్‌కి నష్టం జరగకుండా చూడాలని ఆయన తెలిపారు. సిమెంటు, బీటీ రోడ్లు,ప్రహరీలు తదితర పనులను కేంద్రం మంజూరు చేసిన ఉపాధి హామీ నిధులతో పనులు కల్పిస్తున్నట్లు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామాల్లో ప్రకటించాలని, అయితే అందులో కూడా ఉపాధి కూలీలతోనే పనులు చేయించేలా చూడాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉపాధి నిధులను 2014 నుండి 2019 వరకు చేసిన నీరు -చెట్టు పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు కనపడుతున్నదన్నారు. దీనివల్ల ఈ సంవత్సరం ఉపాధి కూలీలకు కల్పించే పనులకు నిధులు కొరత ఏర్పడి, సరిపడా పనులు కల్పించడానికి ఆటంకం కలుగుతుందన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా నిర్వహించే పనుల్లో కూడా ఉపాధి కూలీల ద్వారానే పనులు చేయించడం వలన ఉపాధి కూలీలకు జీవన భృతి దొరుకుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీలో ఉపాధి కూలీల ద్వారా ఎంత ఎక్కువ పనులు కల్పిస్తే , మెటీరియల్ కాంపోనెంట్ కి కూడా ఎక్కువ నిధులు కేంద్రం నుండి పెరుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా ఉపాధి హామీకి పెంచాలని,200 రోజులు పనిదినాలు రోజు కూలి 700 రూపాయలుతో పాటు, ఉపాధి హామీలో బకాయిలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల ద్వారా చేయించే పనులను తగ్గించి, మెటీరియల్ కాంపోనెంట్ కు ఎక్కువ నిధులు కేటాయిస్తే,ఉపాధి కూలీల నోట్లో మట్టికొట్టినట్లు అవుతుందని, ఉపాధి హామీ కూలీలకు అన్యాయం జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి కూలీలకు సక్రమంగా పనులు కల్పించకుండా అన్యాయం జరిగితే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ లో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, సిపిఐ పార్టీ నాయకులు మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకురాలు నారాయణమ్మ , ఉపాధి హామీ పథకం మేట్ల సంఘము నాయకులు వై.గోవిందప్ప. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల్ రాయుడు, మహిళా వ్యవసాయ కార్మికుల నాయకురాలు సంజమ్మ. వన్నూరమ్మ. ఉపాధి హామీ పథకం మెట్లు సంఘము నాయకులు లింగన్న, నాగప్ప,ప్రకాష్,సిపిఐ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వైద్యశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాల నేతలు డిమాండ్

విశాలాంధ్ర–గుత్తి: స్థానిక ఆర్ అండ్ బి గృహంలో సీపీఐ మండల కార్యదర్శి రామదాస్,ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్నప్రసాద్, కులవ్యతిరేక పోరాట సమితి మండల కార్యదర్శి మల్లికార్జునలు శుక్రవారండిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక తురకపల్లి రోడ్‌లోని శ్రీలక్ష్మి క్లినిక్ ఓ ఆర్ఎంపి డాక్టర్ వైద్యశాలను 4 రోజుల క్రితం జిల్లా వైద్య అధికారులు వచ్చి సీజ్ చేశారు. ఆ వైద్యశాలను ఓ ప్రభుత్వ డాక్టర్ పేరు మీద క్లీనిక్‌ను నడుపుచున్నాడన్నారు. అయితే ఆ వైద్యాధికారి ఏరోజు ఈ క్లినిక్‌లో వైద్యం చేసిన దాఖలాలు లేవని, అక్కడ అన్నింటికీ ఆ ఆర్ఎంపీ తానై నడుపుతున్నాడని గుర్తు చేశారు. గతంలో ఈ ఆర్ఎంపి వద్ద కొందరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. ఇలాంటి వారికి కఠినంగా జిల్లా వైద్యాధికారులు అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆ క్లినిక్‌ను శాశ్వతంగా మూసి వేయించి మండల ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. లేని పక్షంలో తాము ప్రజా ఉద్యమాలు చేపడతామని స్థానిక సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లాలెప్ప, గుత్తి టౌన్ అధ్యక్షులు హరి, గుత్తి మండల కార్యదర్శి కరిటికొండ శివ, రామంజి, లోక్ నాథ్, ఓబులేసు, ఓబులరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన పరిటాల సునీత

విశాలాంధ్ర–రాప్తాడు: గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జులు, ముఖ్యనేతలతో సీఎం నారా చంద్రబాబు సమావేశం నిర్వహించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర మర్యాద పూర్వకంగా కలిసి కాసేపు మాట్లాడారు.

తలుపూరు–సింగంపల్లి గ్రామాల్లో పల్లె పండుగ

విశాలాంధ్ర–ఆత్మకూరు: మండలంలోని తలుపూరు సింగంపల్లితండా, సింగంపల్లి గ్రామ పంచాయతీలలో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి లక్ష్మీ నరసింహ, విస్తరణాధికారి కామక్క, మండల నీటి సరఫరా శాఖాధికారి శివ కుమార్, ఏపీవో సుజాత, పంచాయతీల కార్యదర్శులు మక్బుల్‌భాష, శిరీష, ముకాంబిక వీఆర్వోలు నాగప్రసాద్,సుధాకర్‌రెడ్డి తదితరులు టీఏ ఈశ్వరమ్మ, నాగార్జునలు ఎఫ్ఏ లు అభి, విజయ్ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి మృతి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మండలం మోపిడికి చెందిన రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధినేత నర్రా కేసన్న, ఉరవకొండ మాజీ సర్పంచ్ నర్రా సుజాత దంపతుల కుమారుడు నర్రా చైతన్య శుక్రవారం బెంగళూరులో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. నర్రా కేసన్న దంపతులు ఉరవకొండ నియోజకవర్గ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల వారికి స్వచ్ఛందంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టారు. 24 గంటలు ప్రజాసేవ గురించి ఆలోచించే కేసన్న దంపతుల కుమారుడు నర్రాచైతన్యను ఎంబిబిఎస్‌లో చేర్పించి, కోర్సు పూర్తయిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనుకున్నారు. ప్రస్తుతం ఈఏడాది ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న చైతన్య అకాల మరణం వారి తల్లిదండ్రులతో పాటు పలువురిని శోకసముద్రంలో ముంచేసింది. వైద్య విద్యార్థి మృతి పట్ల రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు మిత్రులు, ప్రజా ప్రతినిధులు సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: ప్రశాంతతకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నబీరసూల్‌తో కలిసి రౌడీ షీటర్లకు, అక్రమమద్యం, మట్కా నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడిన, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో జూదం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సిలింగ్ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రీసర్వే సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు

విశాలాంధ్ర–పుట్లూరు: రీ–సర్వే జరిగిన గ్రామాల్లోరెవెన్యూ అధికారులు ఈనెల 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతాయనీ రీ–సర్వేలో ఏవైనా అభ్యంతరాలుండే రైతులు ప్రజలు ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో అర్జీల రూపంలో అధికారులకు ఇవ్వాలని తహశిల్దార్ శేషారెడ్డి సూచించారు. అనంతరం మడుగుపల్లిలో నిర్వహించే గ్రామ సభలో తహసీల్దార్ శేషారెడ్డి హాజరై సభనుద్దేశించి రైతులకు ప్రజలకు అవగాహన కల్పించి అర్జీలు స్వీకరించారు. త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ గ్రామాల్లోనే పరిష్కరించుకోవాలన్నారు.

బాలుడుని కుటుంబానికి అప్పగించిన పోలీసులు



విశాలాంధ్ర–కణేకల్లు: నాలుగేళ్ల బాలుడు కణేకల్ బస్టాండ్‌లో తమ వాళ్ల నుండి తప్పిపోయి కనేకల్ బస్టాండ్‌లో ఒంటరిగా ఏడుస్తున్న ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. బాలుడు ఒంటరిగా ఏడుస్తు అటు ఇటు ఒంటరిగా తిరుగున్న ఆ బాలుడుని చూసి ఎవరు బాబు ఏడుస్తున్నావు అని స్థానికులు అడగ్గా వాళ్ల తల్లిదండ్రుల పేరు గాని, ఆ బాలుడు పేరుని కూడా ఏమీ చెప్పలేకపోయాడు. స్థానికులు కూడా కొందరు బస్టాండ్‌లో వాకబు చేశారు కూడా. ఇక చివరకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏఎస్ఐ ఈశ్వరయ్య పోలీసులు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వచ్చి స్థానికుల నుండి బాబు గురించి తెలుసుకొని ఆ బాలుడిని తన ద్విచక్ర వాహనంలో ఎక్కించుకొని కణేకల్‌లో వాడు వాడల తిరుగుతూ చివరికు దిగువగేరిలోని పాత సినిమా దగ్గర కావలి శాంతమ్మ మనవడిగా గుర్తించి ఆ బాలుడుని వారి అవ్వ శాంతమ్మకు అప్పగించారు. ఆ బాలుడు పేరు కావాలి జై దీప్ అని తెలిపారు. వారి కుటుంబం వారు కూడా బాలుడు కోసం అన్ని చోట్లా గాలించమని తెలిపారు.బాలుడు తిరిగి వచ్చిన ఆనందంలో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తప్పిపోయిన బాలుని విషయంలో స్పందించిన స్థానికులు మరియు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు తీరుపై పలువురు ప్రశంసించారు.

పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి

విశాలాంధ్ర–బ్రహ్మసముద్రం: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బ్రహ్మసముద్రం, అజ్జయ్యదొడ్డి, ఎరడికెర గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నందు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ హామీ ఇచ్చిందే అమలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశం అన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీరాములు, జడ్పీటీసీ ప్రభావతి, మాజీ ఎంపీపీ వన్నూరుస్వామి, క్లస్టర్ ఇంచార్జి నాగరాజు, ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు, ఎంపీడీఓ నందకిషోర్, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, అనిల్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఏఐఎస్ఎఫ్ 49వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం.!

విశాలాంధ్ర–జెఎన్టియుఏ: అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ వరకు జరుగుతున్న తరుణంలో శుక్రవారం అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు రాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ.. స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు.వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీవో నెంబర్ 107, 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ..రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. జైలు జీవితాలు అనుభవిస్తున్న ఖైదీలకు రోజుకు నూరు రూపాయలు పైగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. కానీ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే హాస్టల్ విద్యార్థులకు కేవలం 52 రూపాయలు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 2500 కు పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ భవనాలు కూలి పోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని గుర్తించి తక్షణమే సొంత భవనాలు నిర్మించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్లో అద్దె భవనాలలో నిర్వహిస్తూ లక్షల రూపాయలు అద్దెలు కడుతున్నారు కానీ వాటికి సొంత భవనాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానుందని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహయాదవ్, వెంకట్ నాయక్, అంజినేయుల, వంశీ, చందు, మంజునాథ్, ఏఐఎస్ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఉమామహేష్ పాల్గొన్నారు.

మాతృ మరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలి–జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో శుక్రవారం జిల్లాస్థాయి మాతా శిశు మరణాల సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ నిర్వహించారు. ఈ ఏడాది జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన 4 మాతృ మరణాల కేసులకు సంబంధించి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ శిశువు జన్మిస్తూ మరణించ కూడదని,, ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదని తెలిపారు. జిల్లాలో జరిగిన మాతృ మరణాలకు గల కారణాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ.బి.దేవి వివరించారు. మాతృమరణాలు నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇచ్చారు.మరణానికి గల కారణాలు తెలుసుకొని, మరోసారి ఇలాంటి మరణాలు జరగకుండా వైద్యులు తమ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నాలుగు మాతృ మరణాలకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన డాక్టర్లకు, పారా మెడికల్ సిబ్బందికి మెమోలు ఇవ్వవలసిందిగా డిఎంహెచ్ఓను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు ప్రసవించే సమయంలో వచ్చే సమస్యలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ను నిపుణులైన గైనకాలజిస్ట్‌లచే వారం రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజరిన్ కాన్పులు కాకుండా సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు.అనంతరం 'పోషకారిగవి–ఆరోగ్య ప్రదాయిని' అనే గోడ పత్రికను శిశుసంక్షేమ శాఖ, అనంతపురం వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునగాకు తీసుకోవడం వలన రోగనిధక శక్తిని, ఎనర్జీని పెంచు తుందని, మెరుగైన జీర్ణక్రియ, విట మిన్ ఏ,సి, క్యాల్షియం, ఐరన్, పొటాషియం పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. ప్రొటీన్స్, మినరల్స్, అమినో ఆసిడ్స్, యాంటీ యాక్సిడెంట్స్, ఫ్లవనాయిడ్స్ లభిస్తాయని, చెక్కర వ్యాధి, కొలెస్ట్రాల్ , యాంటి–ఇంప్లామాంటరి చర్మం, జుట్టు కు మేలు చేస్తుందన్నారు. 100 జబ్బులను వరకు నిరోధిస్తుందని, ప్రతి ఒక్కరూ మునగ ఆకు లేదా పొడి ద్వారా నిత్యం ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చున్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఈ.బి.దేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ విభాగ అధికారిణి శంషాద్ బేగం,డీసీహెచ్ఎస్ ఇంచార్జ్ డా.డేవిడ్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యుడు నవీన్ కుమార్, బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డా.శ్రీనివాసులు,డీఐవో డా. యుగంధర్, లక్ష్మన్న,హేమలతలు పాల్గొన్నారు.

వామ్మో చిరుతపులి.. భయాందోళనలో రైతన్నలు

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్ : మండల పరిధిలోని బోరంపల్లి–గంగవరం గ్రామాల మధ్య గల అరటి తోటలో చిరుత పులి పడుకొని ఉండడం చూసి రైతు గోవర్ధన్ శుక్రవారం భయపడి పరుగులు పెట్టాడు. చుట్టూ పక్కల రైతులకు సమాచారం ఇచ్చి.. అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. వారం రోజులుగా బోరంపల్లి, గంగవరం గ్రామాల మధ్య చిరుత సంచారంతో రైతులు వెళ్లే పరిస్థితి లేదని, అటవీ శాఖ అధికారులు మాపై దయ తలచి చిరుత నుంచి కాపాడాలని వారు వేడుకున్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు అన్నదానం

విశాలాంధ్ర–గుత్తి: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు శుక్రవారం అనగనదొడ్డికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పొట్టిపాడు మహేష్, గుత్తి టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా ఉచిత పోషకా భోజనం అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తల్లి శారదమ్మ, నారాయణస్వామి భార్య త్రివేణిల జ్ఞాపకార్థకంగా ప్రతి శుక్రవారం గుత్తి ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు ఉచిత అన్నదానం చేపడుతున్నామని అందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పల్లె పండుగ

విశాలాంధ్ర–బెలుగుప్ప: పల్లె పండగ కార్యక్రమం శ్రీరంగాపురం–నక్కలపల్లి గ్రామంలో నిర్వహించారు. అందులో భాగంగా శ్రీరంగాపురం, నక్కలపల్లిలో ఐదు రోడ్లకు రూ.20 లక్షలు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో లక్ష్మీనారాయణ,ఏపీవో సూర్య ప్రకాష్,సర్పంచు, పిఆర్ ఇంజనీర్ పరశురాం,పార్టీనాయకులు మల్లికార్జున,కార్యకర్తలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

విశాలాంధ్ర–రాప్తాడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పీడీ బి. రాజశేఖర్ రెడ్డి తను పనిచేస్తున్న పాఠశాలకు రూ. 20వేలు విలువచేసే మైక్ సెట్ ను వితరణ చేశారు. పాఠశాలలో జరిగే అసెంబ్లీ, ఇతర కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా రీఛార్జబుల్ మైక్‌సెట్‌ను అందించడం పట్ల హెచ్ఎం సాంబశివుడు, ఇతర ఉపాధ్యాయ బృందం శుక్రవారం అసెంబ్లీ సమయంలో అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీలకు సురక్షితమైన ప్రసవం

విశాలాంధ్ర–కూడేరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రసవం సురక్షితమని డా.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కూడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన గర్భవతులకు క్లినిక్ డే సందర్భంగా డా.లక్ష్మీనారాయణ గర్భవతులకు వివిధ రకాలైన పరీక్షలు చేపట్టారు.

లెప్రసి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర–యాడికి: మండల కేంద్రంలో నీ విజన్ హై స్కూల్ జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు లెప్రసీ వ్యాధి పైన శుక్రవారం డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర, సూపర్ వైజర్ రాంప్రసాద్ గౌడ్, విజన్ స్కూల్ కరస్పాండెడ్ విశ్వనాథ్, విజన్ స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన మెడికోలు

విశాలాంధ్ర–అనంతపురం: ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం 2823 బ్యాచ్‌కు చెందిన ద్వితీయ సంవత్సర వైద్య విద్యార్థులు జానకి దివ్య తేజ్,దివ్య శేకావత్‌లు ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని మీరాపూర్, రివారిలోని ఇందిరా గాంధీ యూనివర్సిటీలో భారత దేశ యువజన సర్వీసుల క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరం (నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్)కు డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ఎంపికైనట్లు రిజిస్ట్రార్‌ఆచార్య డా.రాధికరెడ్డి ఉత్తర్వులు పంపించారని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఈ క్యాంపుకు యూనివర్సిటీ నుంచి కేవలం ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేయగా అందులో ఇద్దరు మెడికల్ కళాశాల అనంతపురం వైద్య విద్యార్థులు కావడం తమ కళాశాల గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యువత చెప్పే సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆచార వ్యవహారాలు, రకరకాల పోటీలు ద్వారా జాతీయ సమైక్యత పెంపొందించే విధంగా విద్యార్థులలో భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలిపే వీలు ఉంటుందని, ఆ పోటీలలో మంచి ప్రతిభను ప్రదర్శించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా. ఎస్ మాణిక్యరావు తెలిపారు. వైద్య విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సామాజిక వికాసం, సామాజిక బాధ్యత, దేశం అభివృద్ధి పట్ల అంకితభావం, జాతీయ సామరస్యం అలవాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో యువ పాత్ర కీలకం

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: ప్రజాస్వామ్యంలో యువతపాత్ర కీలకమని తహసీల్దార్ మునివేలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుహక్కు నమోదుపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా తహసీల్దార్ మునివేలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. మెరుగైన పాలనకు బాటలు వేస్తూ పౌరుల బంగారు భవితను ఓటే నిర్దేశిస్తుందని చెప్పారు. దేశ గతిని మార్చేది వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటేనన్నారు. చైతన్యశీలురైన ఓటర్లే స్వామ్యానికి దీపస్తంభాలని తెలిపారు. 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్‌కుమార్, అధ్యాపకులు సుబ్బరాయుడు, శంకర్ లింగ, హనుమంత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన గ్రామసభలు

విశాలాంధ్ర–పామిడి: జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు పామిడి మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం 18వ తేదీ(శుక్రవారం) నుంచి 24వ తేదీ గ్రామ సభలను నిర్వహిస్తు న్నట్లు తహసీల్దార్ శ్రీధర్ మూర్తి తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం 18న సొరకాయల పేట, నెమళ్లపల్లిలో చేపట్టారు. శనివారం (నేడు) 19న అప్పాజీపేట, దేవరపల్లిల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు తెలియజేయడం రీ సర్వే పూర్తయిన అయిన గ్రామాల్లో రైతులకు అపరిష్కృతంగా ఉన్న కొన్ని సమస్యలను అనగా జాయింట్ ఎల్పీఎం (ఎల్‌పిఎం) లను విభజించుట, కాథా నెంబర్లు మిస్ మ్యాచ్ అయివుంటే సరిచేయుట, పట్టాదారు పాస్ పుస్తకం నందు ఆసామీ పేరు గాని తండ్రి పేరు గాని తప్పుగా పడి ఉంటే సరి చేయుట, ఆధార్ నెంబర్లు సరి చేయుట, సెల్ ఫోన్ నెంబర్లు ఫీడ్ అయివుండకపోతే ఫీడ్ చేయడం, మ్యుటేషన్ లు చేయడం మరియూ తదితర రీ సర్వే మరియూ రెవిన్యూ సమస్యలపై పై షెడ్యూల్ మేరకు తహసిల్దార్ మరియు రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడును.సంబంధిత గ్రామ పరిపాలన అధికారి, సచివా లయ సర్వేయర్ ఈ సమావేశానికి హాజరవుతారన్నారు. రైతులు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు.

నవంబర్ 1 నాటికి పిఎసిఎస్‌ల కంప్యూటరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

విశాలాంధ్ర–శెట్టూరు: నవంబర్ 1 నాటికి పిఎసిఎస్‌ల కంప్యూటరైజేషన్ 100 శాతం పూర్తిచేయాలని తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురామారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పిఎస్‌సిఎస్ ల కంప్యూటరైజేషన్ కు సంబంధించి ప్రక్రియపై పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వో, పిఎస్‌సీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

SRI VANI DEGREE AND PG COLLEGE
affiliated to SKU, Ananthapuramu)
NH 44, KAKKALAPALLI CROSS, NEAR SAKSHI PRESS
ANANTHAPURAMU -515002 (AP) ph:8977550486

ADMISSION NOTIFICATION FOR SPOT ADMISSIONS & CATEGORY 'B' SEATS
Applications are invited from the eligible candidates for the academic year 2024 - 25,
Under spot admissions & category 'B' seats into the first year M.Com. (Professional),
M.Sc.(computer-science).M.Sc.(Biochemistry),MSW courses.
Applications issue on words 17-10-2024 Last date: - 24-10-2024.

Courses	Vacant seats	
	SPOT	CATEGORY 'B' SEATS
M.Com. (Professional)	32	12
M.Sc.(computer-science)	31	12
M.Sc.(Biochemistry)	24	09
MSW	32	12

Eligibility: As per the guidelines issued by APSCHE

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19, అక్టోబరు 2024

స్వర్ణకారులకు ఎన్ఫోర్స్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం స్వర్ణ కారుల అభివృద్ధికి మరో శ్రీకారం చు ట్టింది. ఇందులో భాగంగా ఏపీలోని స్వర్ణకారులకు ప్రత్యేకంగా ఎన్ఫోర్స్మెం ట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార పూర్వకంగా ప్రకటించారు. ఈకార్పొరేషన్ స్వర్ణకారులకు ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. దీంతో ధర్మారంలో ఉండే స్వర్ణకారులు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు ఖలీల్, ఉపాధ్యక్షులు ప్రకాష్ రావు, కార్యదర్శి మోక మురళి హర్షం వ్యక్తం చేస్తూ అంజుమాన్ సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సంఘం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్వర్ణ కారులకు ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం నిజంగా శుభదాయకమని తెలిపారు. ఈ కార్పొరేషన్ ద్వారా స్వర్ణకారులకు ముఖ్యమంత్రి అండగా ఉండడం, అభివృద్ధికి శ్రీకారం చుట్టడం పట్ల తాము సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో స్వర్ణకారులు అభివృద్ధి బాటలో నడుస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గోవింద రాజులు, అనిల్ సేట్, సమీర్, షబ్బీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ వారోత్సవాలు ప్రజలు సద్వినియోగం చేసుకోండి..ఎంపీడీవో సాయి మనోహర్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 22నుండి 25వ తేదీ వరకు మొబైల్ ఆధార్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ వారోత్సవాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము తెలిపిన తేదీలలో మొబైల్ క్యాంపులను నిర్వహిస్తూ తగు సూచనలను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సచివాలయంలో ప్రజలు స్కూల్ పిల్లలు వచ్చేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా 0-5 సంవత్సరాలు వయసు కలిగిన వారందరినీ కూడా ఎన్రోల్మెంట్ చేయాలనీ తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్లకు టిఏ తో పాటు డిఏ కూడా మంజూరు చేయబడునని తెలిపారు. 2011 సంవత్సరం నుండి 2016 మధ్యలో ఆధార్ తీసుకోనిబడిన, కొత్తగా ఎన్రోల్మెంట్ అయిన వారి డాక్యుమెంట్స్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ను సంబంధిత సచివాలయంలోని మహిళ పోలీస్ కార్యదర్శి విధిగా పరిశీలించి సంతకం చేయాలని తెలిపారు. మొబైల్ డిజిటల్ అసిస్టెంట్ల స్థానంలో సదరు సచివాలయంలో వేరే కొరికి డిజిటల్ అసిస్టెంట్ ఇంచార్జ్ కూడా ఇవ్వాలని తెలిపారు. ఈ ఆధార్ వారోత్సవాల్లో ప్రతి సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి టీం లీడర్ గా మహిళా పోలీస్ వారు పరిశీలన అధికారిగా డిజిటల్ అసిస్టెంట్ కన్వీనర్ గా ఉండాలని తెలిపారు.కావున ప్రతి సచివాలయంలో కూడా ఈ మొబైల్ ఆధార్ వారోత్సవాలను తప్పనిసరిగా విజయవంతం చేసేలా సమన్వయంతో తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలోనూ ఈ షెడ్యూల్ తేదీలను సదరు గ్రామాలలో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం కూడా చేయాలని తెలిపారు. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలలో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, తేదీలవారీగా సేవలు ప్రజలకు అందించబడునని తెలిపారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి ద్వారా0-5 సంవత్సరం లోపు వయసు ఉన్న విద్యార్థులకు అందరూ ఆధార్ అప్డేట్ తప్పక చేసుకునే విధంగా పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారాన్ని అందించాలని కూడా వారు తెలిపారు. తదుపరి వెలుగు ఏపీఎం మహిళా సంఘాల సభ్యులు సూపర్వైజర్లు ఐసిడిఎస్ ల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వారు తమ ఉపాధి హామీ కూలీలకు తప్పక ఆధార్ అప్డేట్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మైనర్ బాలిక అదృశ్యం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధి లోని రొళ్ల కొండ గ్రామానికి చెందిన రాధిక(16) ప్రస్తుతం పరిగి మండలం సేవా మందిరం దగ్గర స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తోది. దసరా పండుగ సందర్భంగా తన స్వగ్రామం వచ్చింది. ఈనెల 12 న తన ఇంటి నుండి ఎవ్వరికీ తెలియ కుండా వెళ్ళిపోయింది. ఇప్పటి వరకు వారి బంధువులు ఎంత వెతికినా కూడా ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం పోలీసు స్టేషన్‌లో తండ్రి శివన్న ఫిర్యాదు మేరకు సబ్ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి,అమ్మాయి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడతామని ఎస్సై తెలిపారు.

ఎన్‌సిసి విద్యార్థులకు ట్రెక్కింగ్‌లో శిక్షణ

విశాలాంధ్ర-హిందూపురం: హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయతీ ఎల్ఆర్‌జి విద్యాలయానికి చెందిన విద్యార్థులు ట్రెక్కింగ్ లో శిక్షణ రావడం అభినందనీయం. వివరాల్లోకి వెళితే, తిరుపతి కేంద్రంగా ఈనెల 6 నుండి 13వ తేదీ వరకు నిర్వహించిన ట్రెక్కింగ్ శిక్షణలో భాగం గా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ఐదు డైరెక్టర్లకు సంబంధించి 510 మంది ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.ఇందులో కర్నూలు గ్రూపులో భాగమైన 6 ఆంధ్ర బెటాలియన్ తరపున పాల్గొన్న 10 విద్యార్థులలో స్థానిక కిరికిరా యల్ ఆర్ జీ విద్యాలయానికి చెందిన బి.ఎన్. నీరజ్,ఎం.భరత్‌తేజ లతోపాటు థర్డ్ అధికారి కె.ఎన్. హరి కుమార్ పాల్గొన్నారు. వారం పాటు జరిగిన శిక్షణలో దాదాపు 150 కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో యాత్రను కొనసాగించి లక్ష్యాన్ని పూర్తి చేశారు. ట్రెక్కింగ్‌లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాలసుందరం, ప్రధానోపాధ్యాయులు ఈ. ప్రసాద్, ఏవో సంజీవరెడ్డి, ఉపాధ్యాయులుతో పాటు తల్లిదండ్రులు అభినందించారు.

కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీ కేంద్రానికి చెందిన సువర్ణమ్మ ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే రొల్ల మండలానికి చెందిన మల్లసముద్రం గ్రామానికి చెందిన నారాయణప్ప భార్య సువర్ణమ్మ(67) గత ఆరు సంవత్సరాలుగా రాజీవ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున కడుపునొప్పి తలలేక ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏ.ఎస్సై చంద్రశేఖర్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామాల కోసం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

మాతృ మూర్తులకు అన్నదానం

విశాలాంధ్ర-హిందూపురం: లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు కీ.శే.రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్, దాదాపు 65 మంది మహిళలకు శుక్రవారం ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం యథా విధిగా నిర్వహించారు. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృ మూర్తులకు(గర్భిణిలకు) భోజనం ఉచితంగా అందజేయడం తన అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ గారి మిత్రమండలి పాల్గొన్నారు.

ప్రభుత్వ చౌక ధాన్య నిల్వలు పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వ చౌక ధాన్యపు స్టాక్‌పాయింట్‌ను (ఎంఎల్ఎస్) ఆర్డీవో మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్టాకు రిజిస్టర్ లోని స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, కరెక్టుగా ఉందని వారు తెలిపారు. అలాగే గోదాముల్లోని బ్యాగులు కూడా తూకం వేసి పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించామని వారు తెలిపారు. ఎక్కడా ఎలాంటి పొరపాటు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అధికారులకు వారు సూచించారు. కార్యక్రమంలో సిఎస్‌డిటి లక్ష్మీదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌కు సహకరించిన మెడికల్ స్టోర్ అసోసియేషన్

విశాలాంధ్ర-హిందూపురం: స్థానిక ప్రెస్ క్లబ్ శిథిలావస్థకు చేరుకోగా, మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ వారు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరించి, ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం రూ.50 వేలు గౌరవ సీనియర్ జర్నలిస్టు జొకబ్ కు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజికి అందించారు.

జాబ్ మేళా ను సద్వినియోగ పరుచుకోండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ యొక్క ఉద్దేశమని నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ మక్బూల్ భాష తెలిపారు.వారు తెలిపిన వివరాల మేరకు ఈనెల 22న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో కళాశాలలో జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు పీజీ, డిగ్రీ, డిప్లమా, ఐటీఐ, ఇంటర్, పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన 18-35 ఏళ్ల లోపు యువత పాల్గొనాలని సూచించారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న అభ్యర్థులు బయోడేటా, ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలకు హాజరుకావాలని హరిని వివరాలకు 78915 41994 ఫోన్ నందు సంప్రదించాలని వారు తెలిపారు.

వరద బాధితులకు రూ.50 వేలు విరాళం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: విజయవాడ ప్రాంతంలో వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లికి చెందిన విజ్ఞాన భారతి విద్యాలయ కరస్పాండెంట్ ఎం. వెంకట కృష్ణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 50 వేలు విరాళం అందించారు. దీనికి సంబంధించిన చెక్కును శుక్రవారం విజయవాడలోని సెక్రటేరియట్‌లో వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ పేషీలో మంత్రికి అందజేశారు.వరదల కారణంగా ప్రజలు పడుతున్న కష్టాలను చూసినవెంకట కృష్ణ తమ ఆర్థిక సహాయం ద్వారా కష్టాల్లో ఉన్న ప్రజలకు నేరుగా సహాయం చేయాలని సంకల్పించారు. సాటి మానవులు ఆపదలో ఉండగా ఆదుకోవడం తన బాధ్యతగా భావించి తనవంతుగా సహాయం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా మంత్రి వరద బాధితులను ఆదుకోవడానికి సహాయం చేసిన వెంకట కృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిఒక్కరూ చేస్తున్న ఈ సహాయం, వరద బాధితుల కోసం అవసరమైన తక్షణ సహాయం అందించడంలో కీలక పాత్ర పోషించనుంది అని మంత్రి తెలిపారు.

వాల్మీకి విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని దుద్దే బండలో నూతన వాల్మీకి విగ్రహావిష్కరణకు రాష్ట్ర బీసీ చేనేత శాఖామంత్రి సవిత శనివారం ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి విగ్రహ ఆవిష్కరణకు హిందూపురం ఎంపీ పార్థసారథి, ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘం నేతలు తరలివస్తున్నందున పెద్ద ఎత్తున వాల్మీకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని గ్రామోత్సవం,అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉంటాయని తెలిపారు.

తూనిక కొలతలు శాఖ అధికారులు.పరిశీలన

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో చౌక ధరల దుకాణ యజమానుల వద్ద ఉన్న తూనిక కొలతలకు శుక్రవారం హిందూపురం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శివశంకర్ వారు తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 26 చౌక ధరల దుకాణం డీలర్లు దగ్గర ఉన్న తూనిక కొలతల పరికరాలను పరిశీలించి సీల్ వేశారు. అనంతరం ఎఫ్‌పి షాప్ డీలర్లకు పలు సలహాలు సూచనలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు బియ్యం కందిపప్పు చక్కెర వాటిని కార్డుదారులకు సమయానికి అందుబాటులో ఉండి సరైన తూకంతో సక్రమంగా అందించాలన్నారు. వినియోగదారులకు అందించే నిత్యవసర సరకు కొలతల్లో ఎలాంటి వ్యత్యాసం లేకుండా కార్డుదారులకు అందించాలని తెలిపారు.తూకాల్లో తేడా వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి,విఆర్‌ఓలు రెవెన్యూ మరియు లీగల్ మెట్రాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పండుగ ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని ముత్తకూరు,గుణే మోర బాగల్, తాళ్లకెర గ్రామాల్లో పల్లె పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్లు,డ్రైనేజీలకు ఉపాధి హామీ కూలీలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు అలాగే పల్లె పండుగ ద్వారా గ్రామాల అభివృద్ధి ఎంతో అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్,ఈవోపీఆర్డీ నాగరాజునాయక్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, అమరీష్, ఖాలదర్ భాష, సర్పంచులు జగదాంబ కృష్ణప్ప, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మైనార్టీ నాయకుడు షబ్బీర్,ఏపీవో భార్గవి, ఈసి లక్ష్మీ నాయక్, అసిస్టెంట్ దాసన్న, తిరుమలగౌడ్,కాచికుంట వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు మంజునాథ్,రమేష్,చిత్రలింగప్ప, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీకి దూరంగా డంపింగ్ యార్డ్‌ను మార్చాలి

దుర్వాసన,పొగలు, వ్యర్థాలతో రోగాల బారిన పడుతున్నాం
వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవోకు ఫిర్యాదు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని ఎముకల గుట్లపల్లి రహదారిలో గల గత ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీలో ఇప్పటికే మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి కొంతమంది లబ్ధిదారులు కాపురాలు ఉంటుండగా మరికొంత మంది లబ్ధిదారులు అక్కడికి వెళ్లలేక ఇప్పటికీ బాడుగఇళ్ళలోనే కాలం గడుపుతున్న పరిస్థితి ఏర్పడింది, అయితే గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు కాలనీకి ఆనుకొని డంపింగ్ యార్డ్ ని ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలోని చెత్తాచెదారాన్ని అక్కడికే తరలిస్తున్నారు, అలాగే చికెన్ మటన్ వ్యాపారులు కూడా వెలువడే వ్యర్థాలను అక్కడే పడేస్తుండడంతో పాటు చెత్తాచెదారానికి నిప్పు పెడుతుండడంతో ఆ పొగనుపించలేక గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నామని ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు వాపోతున్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ లేఅవుట్ నందు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుల బృందం కమిటీ సభ్యులు స్వర్ణలత అధ్యక్షతన పరిశీలించారు, కాలనీ లోని లబ్ధిదారులు పరిశీలన బృందానికి అనేక విషయాలు సమస్యలు తెలిపారు. వీటిలో ప్రధానంగా డంపింగ్ యార్డ్ , చికెన్ వ్యర్థ పదార్థాల వల్ల దుర్వాసన వస్తూ తల తిరుగుడు , తలనొప్పి భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇల్లు పూర్తి చేసిన కరెంటు నీళ్ల సౌకర్యం లేకపోవడంతో గృహప్రవేశాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని బాధపడ్డారు. కాలనీకి ఆనుకొని స్మశాన స్థలం ఉండడంతో ఒంటరిగా ఉండలేక భయపడుతున్నామని బృందం దృష్టికి తెచ్చారు. కాలనీలో భద్రత లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతోందని తెలిపారు,స్మశాన వాటిక కూడా ఉండడంతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నామని వెంటనే స్మశాన వాటికకు రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు, నాయకులు సమస్యలను ఎంపీడీవో పి .ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులకు ఆదేశించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ,వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో బాధితులను సమీకరించి నిరసన చేస్తామని హెచ్చరించారు, కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి ఆంజనేయులు , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు , లబ్ధిదారులు గౌస్ , బాబాజాన్ , ఇనాయ తుల్లా షామీర్ , జహీర్ , షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-అగళి: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎఫ్‌పి షాప్ డీలర్ల తూనికలను హిందూపురం లీగల్ మెట్రాలజీ అధికారి శివశంకర్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎఫ్.పి షాప్ డీలర్లు కిరాణా దుకాణదారులు ప్రజలకు అందించే నిత్యావసరాలు పంపిణీలోఎలాంటి వ్యత్యాసం ఉండకూడదన్నారు. అలా తూకాల్లో మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎచ్చారించారు. అనంతరం కిరాణా దుకాణాల్లో ఉన్న తూనికలు కొలతలను పరిశీలించి వాటికి సీల్ వేసారు.ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రోలజీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆగళిలో మద్యం దుకాణం ప్రారంభం

విశాలాంధ్ర-ఆగళి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన మద్యం పాలసీలో ఇటీవల నిర్వహించిన మద్యం టెండర్లలోమద్యం షాపును దక్కించుకున్న మాజీ సర్పంచ్ రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మండలంలో 16 మంది దరఖాస్తు చేసుకోగా రవికుమార్ వైన్ షాప్ దక్కింది. అందులో భాగంగా గురు రాఘవేంద్ర వైన్ షాప్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప నాయకులు కెంచు యాదవ్ కసాపురం శివన్న తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఓబుళ దేవర చెరువు: గ్రామాల్లో మద్యం విక్రయాల కోసం బెల్ట్ షాపు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నల్లమాడ సిఐ నరేంద్ర రెడ్డి, ఎస్సై మల్లికార్జున రెడ్డిలు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం సిఐ నరేంద్ర రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లాటరీ పద్దతి ద్వారా మద్యం విక్రయాలకు లైసెన్సు పొందిన మద్యం దుకాణాల యజమానులు అత్యుత్సాహంతో గ్రామాల్లో మద్యం విక్రయాలకు కోసం బెల్ట్ షాపులను ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామాల్లో పలు ఇబ్బందులు వస్తా యన్నాయన్నారు. తమకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తన సిబ్బందితో శుక్రవారం రాత్రి తుమ్మలకుంట్లపల్లి, గాజుల కుంటపల్లి తదితర గ్రామాల్లో బెల్ట్ షాపుల పై తనిఖీలు చేశామన్నారు. తనిఖీల్లో 192 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆరుగురి పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలిపారు. సమావేశంలో ఏఎస్ఐ కిషోర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినిల ఎంపిక

విశాలాంధ్ర-గోరంట్ల: నియోజకవర్గ పరిధిలో గతంలో జరిగిన బాల్ బాడ్మింటన్ ఆట పోటీల నుండి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఆటల పోటీలకు గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థినిలుఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత, క్రీడా ఉపాధ్యాయురాలు సూర్యనారాయణమ్మ తెలిపారు. అండర్ -14 బాల్ బ్యాట్మిటన్ ఆట పోటీలలో గత మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయికి, నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన 8వ తరగతి విద్యార్థిని అతి సాధారణమైన కుటుంబం నుండి నేత కార్మికుడు సి. శ్రీనివాసులు, కవిత దంపతుల కుమార్తె పల్లవి, మరియు అదేవిధంగా అండర్ -17 బాల్ బ్యాడ్మింటన్ ఆట పోటీలకు 8వ తరగతి విద్యార్థిని నేత కార్మికుడైన నరసింహులు లక్ష్మీదేవి దంపతుల కుమార్తె కళ్యాణి ఎంపికయ్యారని తెలిపారు. నేత కార్మికుల పిల్లలు రాష్ట్రస్థాయి ఆట పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు.

పద్మనాభ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-గోరంట్ల: ఇటీవల అనారోగ్య రీత్యా బెంగళూరులోని హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం బెంగళూరులోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల మండలం ఎర్రబల్లి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు పద్మనాభ రెడ్డిని శుక్రవారం మాజీ మంత్రి ,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త కే.వి.ఉషాశ్రీచరణ్ పరామర్శించారు, ధైర్యంగా ఉండాలని భరోసాకల్పించారు,అలాగే శెట్టిపల్లి మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, కాగానిపల్లి దివాకర్ రెడ్డి మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: పల్లె పండుగ ప్రగతికి అండగా అనే కార్యక్రమంలో భాగంగా చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ సుబ్బారావు పేట కందూరు పర్తి బిటి రోడ్లకు, శెట్టిపల్లి పంచాయతీ బీదిరెడ్డిపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు భూమి పూజ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగా రెడ్డి, బాలాజీ, మీసేవ సూరి, శ్రీదేవి, నందీష్, హనుమంత రెడ్డి, నాగేంద్ర, సోమ శేఖర్, మురళి, జనసేన పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి ఏవి రమణ, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ అగ్గి శ్రీనివాసులు, లక్ష్మణమూర్తి, వెంకటాద్రి, ధర్మేంద్ర, మనోహర్, శంకరప్ప,శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని మాగే చెరువులో గురువారం తేనెటీగల దాడిలో మృతి చెందిన రైతు పెద్దింటి నారాయణప్ప కుటుంబాన్ని శుక్రవారం వైసీపీ టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి శుక్రవారం మృతిని కుటుంబాన్ని పరామర్శించి నారాయణప్ప మృతదేహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారాయణప్ప కుటుంబంలో కరోనాలో కుమారుడు, ఆరు నెలల క్రితం నారాయణప్ప భార్య అనారోగ్యంతో మరణించడం వరుస మరణాలు సంభవించడం చాలా బాధాకరమని, వీరి కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు డాక్టర్ బాబు, పోలేపల్లి హనుమంతుడు, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చేనేత సభకు వందలాదిగా తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 19న స్థానిక మారుతీ రాఘవేంద్రస్వామి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న చేనేత సభకు వందలాదిగా తరలిరావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకరయ్య, పట్టణ అధ్యక్షులు బండి వెంకటేశులు, ఉపాధ్యక్షులు జి.రవి, ప్రధాన కార్యదర్శి కె.జంగమన్న తెలిపారు. ఈసందర్భంగా వారు పట్టణంలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, చేనేత సభకు సంఘీభావం తెలపడం జరిగిందని వారు తెలిపారు. ఈ చేనేత సభలో మన సమస్యల పరిష్కారానికి ఒక మంచి అవకాశం వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బెల్లం తిరుపాలు, కోశాధికారి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే రోగులకు సేవలు

విశాలాంధ్ర-ధర్మవరం: దాతల సహకారంతోనే రోగులకు సేవలు చేయుట ఎంతో తృప్తిని, సంతోషం కలిగిస్తుందని శ్రీ సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సహాయకులకు 360 మందికి భోజనం, నీటిని ఆసుపత్రి వైద్యులు, నర్సుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా మిఠాయిలు పంపిణీ చేశారు.నిర్వాహకులు మాట్లాడుతూ పుట్టపర్తి సాయి బాబా ఆశీస్సులతో కొన్నేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అందిస్తున్నామని తెలిపారు. దాతలు ముందుకు రావడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి మాట్లాడుతూ సేవా సమితి చేస్తున్న ఈసేవలు రోగులకు ఓవరంగా మారి ఆకలి తీరుతోందన్నారు.

ఇంటర్ కళాశాల బాలికలకు అన్నదానం..!

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని 450 మంది బాలికలకు మధ్యాహ్న భోజనాన్ని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ వారు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి దాతగా న్యాయవాది గుంటప్ప-చిన్నూరు గ్రామం వారు దాతలుగా ముందుకు రావడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టడం ఎంతో శుభదాయకమని న్యాయవాది గుంటప్ప తెలిపారు.

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి మహా సమాధి దర్శనం కోసం కేంద్ర సమాచార, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి బెంగళూరు నుంచి ఆయన రోడ్డుమార్గంలో డా.ఎల్.మురుగన్ శుక్రవారం శాంతిభవన్ చేరుకున్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. సత్యసాయి మహా సమాధిని సందర్శించి దర్శనం చేసుకున్నారు.

విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19, అక్టోబర్ 2024

ఇది నిజమే... నమ్మండి బస్టాండ్..!

విశాలాంధ్ర - చాగలమర్రి: చాగలమర్రి ఆర్టీసీ బస్టాండులో వర్షం పడిందంటే సమస్యలు మొదలవుతాయి. కనీసం నడవడానికి వీల్లేకుండా బస్టాండ్ ఆవరణం బురద మయంగా మారుతోంది. దీనికితోడు రహదారులు సైతం సరిగ్గా లేక గుంతలమయం కావడంతో బస్సుల రాకపోకలకు సైతం తీవ్ర అంత రాయం ఏర్పడుతోంది. మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో బస్టాండ్ ఆవరణం మొత్తం చిత్తడిమయంగా మారింది. బస్టాండు నుంచి కర్నూలు, కడప, నంద్యాల, ఆళ్లగడ్డ, ప్రొద్దుటూరు, తిరుపతి తదితర ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగుతుంటాయి. రాత్రి వేళల్లో బస్టాండు ప్రాంగణం చీకటిగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

200 రోజులు పనులు చేపట్టేలా ప్రణాళిక

విశాలాంధ్ర - వెలుగోడు : మండలం నందు ఉపాధి హామీ పథకానికి సంబందించిన పనులపై మండల పరిషత్ కార్యాలయము నందు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రధాన సంచాలకులు జనార్దన్ రావు సమీక్ష నిర్వహించడం జరిదినది. 2024-25 యాక్షన్ ప్లాన్, 100 పని దినములు పూర్తి చేయుట, షోక్ పిట్స్, క్యాటిల్ షెడ్స్, రూఫ్ వాటర్ స్ట్రక్షర్, పల్లె వనాలు, హౌసింగ్, పంచాయితీ రాజ్ పనులపై సమీక్ష నిర్వహించడం జరిగినది. ఈ సమీక్ష నందు ఎంపీడీవో మధుసూదన రెడ్డి, పీఆర్ఏఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఎరువులను రైతులకు ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువ ధరకు విక్రయించరాదని జిల్లా వ్యవసాయ అధికారి వైవీ మురలీకృష్ణ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీమల్లికార్జున ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం నందు ఎరువులు, పురుగు మందుల తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డీలర్లు తమ వద్ద ఉన్న స్టాక్‌ను అధికారులు తనిఖీకి వచ్చి నప్పుడు సులభంగా లెక్కించే విధంగా స్టోర్ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, టెక్నికల్ ఏవో కళ్యాణ్, మండల వ్యవసాయ అధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డిలు ఉన్నారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి: మండల పరిధిలోని చక్రవర్తులపల్లె, డి.వనిపెంట, కొత్తపల్లె గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పొలాలు జలమయమైన రైతులు మినుము, మొక్కజొన్న పంట పొలాల్లో నీరు నిలవకుండా మురుగు నీటి కాలువల ద్వారా నీటిని తొలగించాలన్నారు.

హెూంగార్డు కుటుంబానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర-నంద్యాల: విధి నిర్వహణలో మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి చెక్కు అందజేశారు. జిల్లా నందు పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెూంగార్డు హుస్సేన్‌కు నంద్యాల, కర్నూలు జిల్లాలకు చెందిన హెూంగార్డ్స్ అందరూ కలిసి వారి కుటుంబానికి చేయూతగా రూ.2 లక్షల చెకును హుస్సేన్ భార్య షేక్ షమీనకు అందజేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఈ చెక్కును అందజేశారు.

బాలికలు ఉన్నత చదువులు చదవాలి

విశాలాంధ్ర - ప్యాపిలి: బాలికలు ఉన్నత చదువులు చదివి వారు మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జడ్జి తంగమణి అన్నారు. శుక్రవారం పట్టణంలో బాలికల హైస్కూల్ నందు అంతరాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జడ్జి తంగమని, ఎస్ఐ మధు సూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు ప్రభుత్వం పరంగా మంచి రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. ఉన్నత పదవులు చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ హై స్కూల్ ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

చదరంగం జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న క్రాంతి నగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జిల్లా రాపిడ్, బ్లిడ్జ్ విభాగాలలో చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ సంఘ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, ప్రధాన కార్యదర్శి జి.రామసుబ్బారెడ్డి, శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత ఎస్.సుధాకర్ తెలిపారు. ఎంపికైన జట్లు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నందు జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొంటారని, ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను వినియోగించుకోండి

విశాలాంధ్ర-అవుకు: ఆధార్ అప్డేట్ స్పెషల్ డ్రైవ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగన్న శుక్రవారం తెలిపారు. ఈ నెల 22 నుండి 25వ తేదీ వరకు ఆధార్ అప్డేట్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 22న సంఘపట్నం, అన్నవరం, 23న మెట్టుపల్లి, అవుకు-2, 24న కునుకుంట్ల, చెన్నంపల్లి, 25న ఉప్పలపాడు, మంగంపేట సచివాలయాలలో ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని, ప్రజలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యులే కీలకం

విశాలాంధ్ర -మిడుతూరు: గ్రామ పంచాయతీలలో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వార్డు సభ్యులే కీలకమని ఎంపీడీవో దశరథరామయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి గ్రామానికి ఇద్దరు వార్డు సభ్యుల చొప్పున, ఉప సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతులలో గ్రామ పంచాయతీ పరిపాలన పారిశుధ్యం, తాగునీరు, ఆర్థిక వ్యవహారాలు, గ్రామపంచాయతీ సమావేశాల నిర్వహణ సర్పంచులు, వార్డు సభ్యుల విధులు బాధ్యతలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, ఈవో ఆర్డీ సంజన్న, శిక్షణ పంచాయతీ కార్యదర్శులు అనురాధ, పవన్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే బుడ్డా పర్యటన

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలో శనివారవం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని వెలుగోడు పట్టణ అధ్యక్షులు ఖలీలల్లా తెలిపారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేస్తారని, మోత్కూరు, బోయరేవుల, వెలుగోడు పట్టణంలో, గుంతకందాల గ్రామంలో ఎమ్మెల్యే పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో సన్యాసుల పాలన కొనసాగుతోంది : సీపీఐ

విశాలాంధ్ర - ప్యాపిలి: రాష్ట్రంలో ప్రజా పరిపాలన వదిలేసి సన్యాసుల పాలన కొనసాగుతుందని, ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను వచ్చే విధంగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు. రాష్ట్రంలో ఓ వైపు అధికంగా వర్షాలు పడి రైతులు నష్టపోతున్నారని, వారి ఆదుకొని పంట పరిహార నష్టం అందించాలన్నారు. ప్యాపిలి మండలంలో అధికంగా టమోటా మీద ఆధార పడి జీవనం కొనసాగిస్తూ ఉన్నారని, గత ప్రభుత్వం టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ కేవలం భూమి పూజలకే పరిమితం అయిందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే పెద్ద మండలం ప్యాపిలి అని, అలాంటి మండలంలో అగ్నిమాపక కార్యలయం లేక పోవడం సిగ్గు చేటన్నారు. తక్షణమే అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే సూపర్ సెక్స్ పథకాలను అమలు చేయాలని, లేకపోతే సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, మండల సీపీఐ కార్యదర్శి వెంకటేషు, పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, రిక్షా యూనియన్ నాయకులు గోవిందు, శ్రీధర్ తదతరులు పాల్గొన్నారు.

వారాహి మద్యం దుకాణం, లిక్కర్ మార్ట్‌ను తక్షణమే తొలగించాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణ పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేసిన వారాహి మద్యం దుకాణం, నూతనంగా ఏర్పాటు చేయబోతున్న లిక్కర్ మార్ట్‌ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవిలు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ప్రాంతం నిత్యం విద్యార్థులతో, మహిళలతో, ప్రజలతో రద్దీగా ఉంటుందన్నారు. నంద్యాల పట్టణంలో విద్యాల యాలు, దేవాలయాలు, ప్రజలతో రద్దీగా ఉంటుందన్నారు. ఈ ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుమతి ఇవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే అధికారులు స్పందించి పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేసిన వారాహి మద్యం దుకాణం, లిక్కర్ మార్టును తక్షణమే ఎత్తివేయాలని వారు కోరారు. అధికారులు స్పందించకపోతే పద్మావతి నగర్‌లోని మద్యం దుకాణాల ఎదుట విద్యార్థులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహా కార్యదర్శి ఎర్రి స్వామి, నంద్యాల పట్టణ నాయకులు సిద్ధూ, ఏఐవైఎఫ్ నాయకులు మహి తదితరులు పాల్గొన్నారు.

సోలార్ యాజమాన్యానికి భూములు స్వాధీనం : తహశీల్దార్

విశాలాంధ్ర -మిడుతూరు: మండల పరిధిలోని పైపాళెం, మాస పేట గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను సోలార్ కంపెనీ ఏర్పాటు కొరకు ప్రభుత్వం కేటాయించింది. గతంలో కంపెనీ యాజమాన్యం భూములు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకోవడంతో కంపెనీ ప్రతినిధులు వెనక్కి తగ్గారు. అయితే జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మండలంలో కేటాయించిన భూములను స్వాధీనం చేసుకోవాలని సోలార్ కంపెనీ యాజమాన్యానికి శుక్రవారం ఆదేశించారు. దీంతో మిడుతూరు మండల తహాశీల్దార్ శ్రీనివాసులు తమ రెవెన్యూ సిబ్బందితో పైపాళెం గ్రామం చేరుకున్నారు. దీంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ 1,011 సెంట్ల ప్రభుత్వ భూమిని సోలార్ ప్రైవేట్ కంపెనీకి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, ఈ భూములను జిల్లా కలెక్టర్ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించడంతో గ్రామానికి వచ్చామని రైతులకు తెలిపారు. అనంతరం పైపాళెం గ్రామానికి చెందిన రైతు జగన్ మోహన్ రెడ్డి తహాశీల్దార్‌తో మాట్లాడుతూ తమ గ్రామం 1978లో పంచాయతీగా ఏర్పడిందని, రెవెన్యూ గ్రామంగా గుర్తించమని ప్రభుత్వం నుండి 2002లో ప్రభుత్వ నుండి గెజిట్ విడుదల చేశారన్నారు. ఇప్పటివరకు ఎందుకు రెవెన్యూ గ్రామంగా గుర్తించలేదని తహాశీల్దార్‌పై రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగలూటీలో గ్రామ పంచాయతీ తీర్మానం తీసుకున్న అధికారులు తమ గ్రామ పంచాయతీ తీర్మానం ఎందుకు తీసుకోలేదన్నారు. నాగలూటీ గ్రామ భూములనే స్వాధీనం చేసుకోవాలని, తమ భూములను సోలార్‌కి ఇవ్వబో మని తహాశీల్దార్‌కు తేల్చి చెప్పారు. చేసేదేమీ లేక రెవెన్యూ అధికారులు వెనుతిరిగారు. న్యాయం చేసి ఆదుకోవాలని, లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమని భూములు అనుభవిస్తున్న రైతులు కరాకండీగా తేల్చి చెప్పారు.

పల్లె పండుగ ముచ్చట్లు

మిడుతూరు: మండల పరిధిలోని జలకనూరు గ్రామంలో శుక్రవారం గ్రామ టీడీపీ నాయకులు డి.శివరామిరెడ్డి, గ్రామ సర్పంచ్ కురువ ఎల్లయ్యల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో జయంతి, పంచాయతీ రాజ్ ఏఈ ప్రతాప్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వేమారెడ్డి రేణుకా దేవి, పంచాయతీ కార్యదర్శి షఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: మండలంలోని ఉమ్మాయిపల్లి, తోలమడుగు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉమ్మాయిపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఉమ్మాయిపల్లి టీడీపీ నాయకులు గోపాల్ రెడ్డి, సర్పంచ్ ఆది నారాయణ రెడ్డి, రమణయ్య, రామ్మోహన్ నాయక్ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. సుద్దమల్ల, సర్వాయిపల్లె గ్రామాల్లో అంతర్గత రహదారుల్లో సిమెంట్ రోడ్డు నిర్మించనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామమద్దిలేటిరెడ్డి, టిడిపి నాయకులు కూడాల నారాయణరెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో ఉమా మహే శ్వరరావు, ఏపీవో రవి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శర్మ, ఈవోపీఆర్డీ రంగనాయక్, పంచాయతీ కార్యదర్శి నూరుల్లా, గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ ఆధ్వర్యంలో పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకులు వీరం ప్రసాదరెడ్డి, జనసేన నియోజవర్గ బాధ్యులు నల్లమల్ల రవికుమార్ హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి కొరకు రూ.20 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్ల ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ అలివేలమ్మ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులే కీలకం

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులదే కీలకపాత్ర అని ఎంపీ డీవో ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమా వేశ మందిరంలో ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లుకు రెండు రోజుల రిఫ్రెసర్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారాలలో స్థానిక ప్రజా ప్రతినిధులే కీలకమన్నారు. త్రాగునీరు వీధి దీపాలు గ్రామ పంచాయతీల ఆస్తుల సంరక్షణ, అక్రమణాల తొలగింపు, పంచాయతీ ఆదాయ వనరులు పెంపు తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. మొదటిరోజు ఆయా గ్రామాల ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీకి ఇద్దరు చొప్పున వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి శిక్షణలు దోహదం

విశాలాంధ్ర-చాగలమర్రి: గ్రామ పంచాయతీల పరిపాలనపై ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా తరగతులు పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీవో మంజులవాణిల అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులరెండు రోజుల శిక్షణ తరగతులను జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామపంచాయతీలకు చెందిన ఉపసర్పంచ్‌లు, పంచాయతీ నుండి ఇద్దరు వార్డు సభ్యులకు శిక్షణను ఇస్తున్నామన్నారు.వారి విధులు, గ్రామాల అభివృద్ధి విధి విధానాలపై శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ తాహీర్‌హుసేన్, పరిపాలన అధికారి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సహాయకులు బాల నరసింహులు, జూనియర్ సహాయ కులు బషీర్ అహమ్మద్, పంచాయితీ కారదర్శులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాటు పడండి..

విశాలాంధ్ర - వెలుగోడు: గ్రామాల అభివృద్ధి కొరకు ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు కృషి చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం ఉపసర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, వ్యక్తాల తొలగింపు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల ఏర్పాటు, ప్రజలకు త్రాగునీటి సరఫరాను సక్రమంగా అందించుటలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాల అమలు గురించి ప్రముఖ పాత్ర వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో, విస్తరణ అధికారి, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

నిధులున్నా పనులు చేయరా : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: జిల్లాలో 439 అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన మరుగుదొడ్ల నిర్మాణ పనులకు నిధులున్నా పనులు ఎందుకు చేపట్టడం లేదని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, మంచి నీటి సౌకర్యంపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓలతో సమీక్ష నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 439 అంగన్వాడీ కేంద్రాలలో 231 టాయిలెట్లు, 425 తాగునీటి పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.1.55 కోట్లను విడుదల చేసిందని నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు.డీఈలు బాధ్యతగా తీసుకొని అన్ని మండలాల ఏఈలతో పనులను చేయించాలన్నారు. క్లస్టర్ సీడీపీవోలు ఏఈలతో మాట్లాడి పనులు చేయించడానికి ఇబ్బందులు ఏంటి అని ప్రశ్నిస్తూ, వెంటబడి పనులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆళ్లగడ్డలో వేడెక్కుతున్న రాజకీయాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: జిల్లా ఆళ్లగడ్డలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. టీడీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి గురువారం ఆళ్లగడ్డకు రావడంతో పోలీసులు ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. అఖిల ప్రియ, ఏవీ సుబ్బారెడ్డిల మధ్య గత కొన్ని సంవత్సరాల నుంచి వైరం కొనసాగుతుంది. ఏవీ ఆళ్లగడ్డకు రావడంతో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందన్న ఆందోళన పోలీసులలో నెలకొంది. ఆళ్లగడ్డలో ఏవీ సుబ్బారెడ్డి ఉండొద్దంటూ పోలీసుల పైన ఎమ్మెల్యే అఖిలప్రియ ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఏవీ సుబ్బారెడ్డి గురువారం ముందుగా విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తర్వాత రద్దు చేసిన విషయం తెలిసిందే. గురువారం ఏవీ సుబ్బారెడ్డి డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఆయన, రవికుమార్‌తో సమావేశం అయ్యారు. రాత్రి సమయంలో సీఐ, ఎస్ఐలు ఏవీ ఇంటి వద్దకు చేరుకొని ఆయనతో మాట్లాడారు. ఏవీ సుబ్బారెడ్డి రాత్రి ఆళ్లగడ్డలోనే ఉండడంతో తన నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. కాగా, ఎమ్మెల్యే అఖిలప్రియ ముఖ్య మంత్రి ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొనేందుకు విజయవాడ వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఏవీ సుబ్బారెడ్డి నంద్యాలకు వెళ్లడం తో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఏదీ, ఏమైనా ఆళ్లగడ్డలో రోజురోజుకు రాజకీయాలు వేడెక్కుతున్నాయి..

నిబంధనలు పాటించకపోతే అనుమతులివ్వొద్దు : సీపీఐ

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా: నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మద్యం షాపులు ప్రారంభించినా, పాఠశాలలు దేవాల యాలకు ప్రభుత్వ కార్యాలయాలకు దగ్గరలో ఏర్పాటు చేసినా మద్యం షాపులను రద్దు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మద్యం దుకాణ షాపును తనిఖీ చేయడానికి వచ్చిన ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులుకు సీపీఐ జిల్లా రమేష్ బాబు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అరుమాండలాల పరిధిలో ఏర్పటు చేసిన మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని అలాంటి షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, రహదారికి దూరంగా మద్యం షాపులు 225 మీటర్ల దూరంలో ఉండాలని వారు అన్నారు. మద్యం దుకాణాలు చాలా చోట్ల గుడులకు, బడులకు, మసీదులకు, ప్రార్థన మందిరాలకు దగ్గరలో ఉన్నాయని అలాంటి వాటికి అనుమతి ఇవ్వొద్దని వారన్నారు. నియోజవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసే దుకాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఇ.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ మనోజ్ కుమార్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏబీఎం పాలెం, ఇందిరానగర్, సీఎస్ఐ పాలెం, మారుతి నగర్, హౌజనగర్, వాల్మీకి నగర్, వడ్డేపేట, గాంధీనగర్ తదితర కాలనీల్లో గత రెండు రోజులుగా కలుషితమైన నీరు వస్తుందన్నారు. నందికొట్కూరు ప్రజలకు మున్సిపాలిటీ ట్యాంకుల ద్వారా పరిశుభ్రమైన మంచినీటిని అందించడంలో అధికారులు విఫలం చెందారన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలో ఉన్న బోర్లు మల్యాల దగ్గర సమ్మర్ స్టోరేజ్ ద్వారా వచ్చే నీరు ఎరుపు, పసుపు రంగుల్లో రావడంతో ప్రజలు తాగడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. అతి సరలాంటి వ్యాధులు వస్తాయని భయపడే పరిస్థితి నెలకొందన్నారు. పట్టణ ప్రజల పైన ఇంటి పన్నులు, నీటి పన్నుల భారం మోపుతున్నారని, అయినప్పటికి స్వచ్ఛమైన నీటిని అందించడంలో అధికారులు దృష్టి పెట్టడం లేదన్నారు. ప్రజలు అనారోగ్యలకు గురికాకముందే మున్సిపల్ అధికారులు తక్షణమే పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు సోమన్న, కాలనీవాసులు బి.శ్రీరాములు, ఉపేంద్ర, మహబాష పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పడం హర్షణీయమని బీసీ విశ్వ బ్రాహ్మణ సాధికార సమితి ఆళ్లగడ్డ నియోజకవర్గ కన్వీనర్ రామా చారి విశ్వకర్మ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు స్వర్ణకారులకు కార్పొ రేషన్ ఏర్పాటు చేసి తద్వారా స్వర్ణకారులు ఆర్థికంగా ఎదుగుదలకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే విశ్వకర్మ జయంతిని కూడా అధికారికంగా జరుపుతామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడంగానే సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి అధికారికంగా జరపడం జరిగిందని, దీనిపై విశ్వబ్రాహ్మణులు అందరూ హర్షం వ్యక్తం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుల కార్పోరేషన్లు నిర్వీర్యం అయిపోయాయని, విశ్వ బ్రాహ్మణులు, స్వర్ణకారులు ఆర్థికంగా దెబ్బతిన్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలలో ఉన్న అన్ని కులాల వారికి న్యాయం జరుగు తుందని, దీపావళికి మూడు సిలిండర్లు, జనవరి నాటికి కొత్త పెన్షన్లు అందజేస్తారని ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు.

మండల అభివృద్ధి కోసం అధికారులు చొరవ చూపాలి

విశాలాంధ్ర -రుద్రవరం: మండల అభివృద్ధికి ప్రతి అధికారి ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీడీవో భాగ్య లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ, ఎంపీడీవో తహశీల్దార్ మల్లికార్జునరావులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న వాతావరణం ప్రభావం వల్ల పారిశుద్ధ్యం లోపించకుండా, మురికి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం, తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏవో సుబ్రహ్మణ్యం, పి ఆర్ ఏఈ కమల్ సాహెబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షఫ్రక్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సభ్యుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - నంద్యాల: ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యుల సమస్యలు పరిష్కరించాలాంటూ జిల్లా అస్పత్రి సూపరింటెండెంట్ జిలానికి సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎండీ జిలానీని మర్యాదపూర్వకంగా కలిశారు. సిబ్బంది కొరతగా ఉన్న వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టులు భర్తీ చేయాలని, ఆదోని డివిజన్ నందు మెడికల్ కాలేజీ ప్రారంభం కానందున అక్కడికి బదిలీ చేసిన వారిని ఇక్కడి ఖాళీ పోస్టులలో నియమించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై సానుకులమైన నిర్ణయాలు తీసుకొంటామని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎండీ జిలానీని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.తిరుపాలయ్య, జిల్లా సహాధ్యక్షులు శ్రీహరి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వరప్ప, డి.ఫక్రుద్దీన్, దేవిడ్ సుందరం, సిటీ అధ్యక్షులు కె.సత్యం, సిటీ ఆర్గనైసింగ్ కార్యదర్శి సర్వర్ బాష, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...